# చంద్రుడు - అమావాస్య - అమావాస్య పేరు

చంద్రుడికి స్వతఃసిద్ధమయిన తేజస్సు లేకపోవడంచేత, భూమి లాగానే సూర్యుడి కిరణాల వల్ల ప్రకాశవంతం అవుతూంటాడు. చంద్రుడు భూమి చుట్టూ, తన చుట్టూ తానే తిరుగుతూ ఉండటం చేత , చంద్రుడిలో ప్రకాశవంతంగా ఉండే భాగం అన్ని సమయాలలో కనపడదు. మనకు కనపడే వెలుతురు భాగాన్ని అనుసరించి చంద్రబింబం మనకి ఒకప్పుడు చిన్నదిగా, పెద్దదిగా కనపడుతూ ఉంటుంది. ఒక్కోసారి అసలు కనపడదు కూడా. ఈ కనపడకుండా ఉండే రోజులని అమావాస్య రోజులు అంటారు అన్న మాట.

చంద్రుడి ఎనిమిది రూపములు ఈ క్రింది విధంగా ఉన్నాయి

- అమావాస్య
- పూర్ణిమ
- శుద్ధ తదియ
- బహుళ తదియ
- శుద్ధ అష్టమి
- బహుళాష్టమి
- శుద్ధ ద్వాదశి
- బహుళ ద్వాదశి

అమావాస్య మొదలు 4 రోజులకి చంద్రబింబంలో నాలుగో వంతు కనపడుతుంది - ఇది శుద్ధ తదియ పోయి చవితి జరుగుతున్న కాలం

చంద్రబింబం సరిసగం కనపడుతూ ఉన్నప్పుడు, శుద్ధ సప్తమి గడిచి అష్టమి జరుగుతున్న కాలం



PDF created with pdfFactory trial version www.pdffactory.com

చంద్రబింబం పూర్ణంగా కనపడుతూ ఉన్నప్పుడు పూర్ణిమ తిథి అన్న మాట.

ఇక పూర్ణిమ తిథి నుంచి కృష్ణ పక్షం మొదలు అయ్యి - చంద్రుని కళాకాంతులు తగ్గుతూ అమావాస్య రోజులు వస్తాయి అన్న మాట.

ఇక్కడ ఒక చిన్న కథ చెప్పుకోవాలి - అసలు అమావాస్యకి ఆ పేరు ఎలా వచ్చింది అంటే

"అమావసువు" అనే ఒక పితృదేవత ఉండేవాడు. అతనికి ఇంద్రియ నిగ్రహం చాలా ఎక్కువ. "అచ్ఛోద" అనే ఒక ఆవిడ ఈ అమావసువుని ప్రేమించి, ఇతనిని లోబరుచుకోవాలి అని ప్రయత్నిస్తే , అది వ్యర్థం అయ్యింది. అమావసువు ఆమెని నిరాకరించి పంపించేసాడు.

ఈ సంగతి ఇతర పితృదేవతలకి తెలిసి, అతని నిగ్రహ శక్తికి మెచ్చి, అతడు "అచ్ఛోద"ని నిరాకరించిన దినం తమకు సుదినము అని నిశ్చయించుకుని అమావసువు పేరు శాశ్వతంగా నిలిచి ఉండాలి అని , ఆ రోజుకి "అమావాస్య" అని నామకరణం చేశారు.

అందుకని అమావాస్య , పితృదేవతలకి అత్యంత ఇష్టమయిన రోజు అయ్యింది అన్న మాట.

మరి "అచ్ఛోద"ని ఏం చేశారు అనుకుంటున్నారా? - ఆమెని మానవ లోకంలో "మత్స్యగంధి" గా పుట్టమని శపించారు. మత్స్యగంధి ఎవరో తెలుసు కదా - సత్యవతి అనే పేరు కల జాలరి పిల్ల.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఈమెకి పరాశర మహర్షిద్వారా వ్యాస మహాముని కలిగాడు. తరువాత ఈమెని భీష్ముడి తండ్రి శంతనుడు పెళ్ళి చేసుకుని చిత్రాంగదుడిని, విచిత్రవీర్యుడిని కని మన మహాభారతానికి పునాది రాళ్ళు వేసారు అన్నమాట.

అదర్రా పిల్లలూ , చంద్రుడు - అమావాస్య - అమావాస్య పేరు కథ


## Keywords:

- amAvAsya
- pUrNima
- Suddha tadiya
- bahuLa tadiya
- Suddha ashTami
- bahuLAshTami
- Suddha dwAdaSi
- bahuLa dwAdaSi
- amAvasuvu
- AchChOda
- Satyavati
- SantanuDu
- Vichitra vIryuDu
- chitrAngaduDu
- bhIshmuDu
- pitru dEvatalu





PDF created with pdfFactory trial version www.pdffactory.com